# ముచ్చటగా మూడోసారి గెలిపించాలి

- **నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి**



నాగర్‌కర్నూల్‌లో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి

నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ), నవంబర్ 19 : సీఎం కేసీఆర్ నాకు దైవసమానులు. కందనూలును సస్యశ్యామలం చేసి నన్ను ఆశీర్వదించడానికి ఇక్కడికి రావడం చాలా సంతోషం. కందనూలు ఒకప్పుడు కరువు జిల్లా. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఎంజీకేఎల్ఐ నీళ్లు తీసుకొచ్చాం. ప్రత్యేక జిల్లా, మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నాం. గతంలో ఇచ్చినమాట ప్రకారం మార్కండేయ లిఫ్టు ప్రారంభమైంది. ఐదు తండాలు, 17 గిరిజన తండాల్లో 8వేల ఎకరాలకు నీళ్లు ఇస్తుండటంతో నా జన్మ ధన్యమైంది. తెలంగాణ, కందనూలుపై సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమ చెప్పలేనిది. నన్ను మూడోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రజల మధ్య నిలబెట్టారు. నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా. జీవితం ఉన్నంత కాలం ప్రజల్లోనే ఉంటాను. నా చర్మాన్ని వదిలి ప్రజలకు చెప్పులు కుట్టిస్తూనే సేవ చేస్తాను. రైతుబిడ్డగా, కూలీ బిడ్డగా ప్రజల ఆశీర్వాదంతో ఎంతో సేవచేశా. కందనూలుకు మెడికల్ కాలేజీ ఇచ్చారు. ఇంజినీరింగ్ కాలేజీ కావాలి. వ్యవసాయం పెరిగినందున పరిశ్రమలు ఇవ్వాలి. దీంతో రైతులకు గిట్టుబాటు ధర వస్తది. రైతులు, కూలీలకు ఉపాధి దొరుకుతది. ఒక ఐటీ హబ్, పరిశ్రమలు మంజూరు చేయాలి. సీఎం కేసీఆర్‌కు ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేం. మా కుటుంబమంతా ప్రజల సేవలోనే ఉంటుంది.

- **ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి**

## మరోసారి అవకాశమిస్తే
# కొల్లాపూర్ రూపురేఖలు మారుస్తా..


కొల్లాపూర్‌లో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, నవంబర్ 19 : 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో చేసుకున్నాం. తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం. నాకు మరోసారి అవకాశమిస్తే కొల్లాపూర్ నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాను. రేపు జరగబోయే ఎన్నికలు ఓ వ్యక్తి అహంకారానికి, కొల్లాపూర్ ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా అన్యాయంగా, అక్రమంగా సంపాదించిన డబ్బుతో మన నాయకులను కొంటున్నారు. ఎంతమందిని కొన్నా ప్రజలంతా మావెంటే ఉన్నారన్న విషయాన్ని గుర్తించుకోవాలి. మన ప్రాంత అభివృద్ధి గురించి మనకన్నా ముఖ్యమంత్రికి బాగా తెలుసు. నియోజకవర్గ సమస్యలు పరిష్కరించిన సీఎం కేసీఆర్‌కు నా ధన్యవాదాలు. శ్రీశైలం నిర్వాసితులు 300మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం గారికే దక్కింది. కొల్లాపూర్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం ఆశీస్సులతో మీ ముందుకొచ్చాను. ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. ప్రత్యర్థులు అక్రమంగా సంపాదించిన డబ్బుల బలంతో, మాయమాటలు చెప్పి ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. వారిని నమ్మకండి. ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ పనిచేస్తా. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం కాబోతున్నారని, ముందస్తుగా మనంతా చప్పట్లు, హర్షాధ్వానాలు చేయాలి. కొల్లాపూర్‌లో ఇంజినీరింగ్ కాలేజీ, మామిడి ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరుతున్నాను.


కల్వకుర్తిలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

# మరోసారి అవకాశం ఇవ్వండి

- **కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

కల్వకుర్తి రూరల్, నవంబర్ 19 : కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలి. సీఎం కేసీఆర్ కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వంద, యాభై పడకల దవాఖానాలు ఏర్పాటు చేశారు. ఎంజీకెఎల్ఐ ద్వారా 80వేల ఎకరాలకు సాగునీటిని అందించి కల్వకుర్తి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా మరో లక్షాఇరవైఐదువేల ఎకరాలకు సాగునీరందనున్నది. పీఆర్ఎల్ఐ-కేఎల్ఐతో నియోజకవర్గమంతా సస్యశ్యామలం కానున్నది. కల్వకుర్తిలో ఇంజినీరింగ్ కాలేజ్, ఐటీ హబ్, ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం, ఎంవీఐ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు సీఎం కేసీఆర్ సహకరించాలని కోరుతున్నా. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్జాల, గట్టిప్పలపల్లి, రఘుపతిపేటను కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.


శాంతినగర్‌లో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

- **బీఆర్ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు**

అయిజ, నవంబర్ 19 : ఎమ్మెల్యేగా ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అలంపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆశీస్సులతో ఓటర్లు ఆదరిస్తే నియోకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను. ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన ప్రజలు, ఓటర్లు, నాయకులకు నా కృతజ్ఞతలు.

- **ఎమ్మెల్యే మర్రి సతీమణి మర్రి జమున,**

# ప్రజల గురించే మర్రి తపన

నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ), నవంబర్ 19 : నా భర్త, మీ అన్న, మీ ఇంటి పెద్ద బిడ్డ, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎంజేఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. 17వేలమందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు, రూ.5కే మంచి భోజనం, పేదలకు ఘనంగా సామూహిక వివాహాలు చేయడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలకు శిక్షణ ఇస్తున్నారు. పేదలకు సామాజిక సేవ చేయడమే లక్ష్యంగా మర్రి ముందుకు సాగుతున్నారు. పదేండ్లలో నాగర్‌కర్నూల్‌ను ఎంతో వేగంగా అభివృద్ధి చేసుకుంటున్నం. విజన్ ఉన్న ఎమ్మెల్యే ఎలా ఉంటారనే విషయాన్ని చేసి నిరూపిస్తున్నారు నా భర్త. ఈరోజు చేసిన సేవా కార్యక్రమాలకు మేము ఏనాడూ ప్రతిఫలం కోరలేదు. ఈరోజు మీ మనస్సులు ఖరాబు చేయాలని చాలామంది బయలుదేరారు. వారి మాటలు పట్టించుకోవద్దు. మేం ఇచ్చిన హామీల్లో 90శాతానికి పైగా అమలు చేశాం. బీఆర్ఎస్ మన కుటుంబం. మనలో మనం కొట్టుకుందాం. తిట్టుకుందాం.. కానీ కాంగ్రెస్‌కు మాత్రం అవకాశం ఇవ్వొద్దు. ఎన్ని మోసపూరిత మాటలు చెప్పినా.. గులుగుడు గులుగుడే.. గుద్దుడు గుద్దుడే.. 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి మర్రన్నను మూడోసారి ఆశీర్వదించాలి. గతానికంటే అధిక మెజార్టీ ఇవ్వాలి. వచ్చే ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయాలో మేం చూసుకుంటాం. మర్రన్న బిజినెస్‌లో గోల్ పెట్టుకొని లక్ష్యం సాధించిండు. రాజకీయంలో ప్రజాసేవే లక్ష్యంగా పెట్టుకొని సేవ చేస్తున్న తత్వం మర్రి జనార్దన్‌రెడ్డిది.


నాగర్‌కర్నూల్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రి జమున

- **ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి**

# బీఆర్ఎస్‌తోనే అలంపూర్ అభివృద్ధి


శాంతినగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అయిజ, నవంబర్ 19 : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పద్నాలుగేండ్లు కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నది. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడిను నిలబెట్టాం. కారు గుర్తుకు ఓటు వేసి విజయుడిని అధిక మెజార్టీతో గెలిపించాలి. సీఎం కేసీఆర్ పదేళ్లుగా అలంపూర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తే అలంపూర్ నియోజకవర్గంలోని సమస్యలు తీరుతాయి. ఆర్డీఎస్, తుమ్మిళ్ల పెండింగ్ పనులు సీఎం కేసీఆర్ హయాంలో పూర్తి చేసి ఆర్డీఎస్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం. ఆర్డీఎస్ ఆయకట్టు పెండింగ్ పనులతో పాటు నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరిధిలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్, 99, 100 ప్యాకేజీ పనులను పూర్తి చేసి నియోజకవర్గ పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు పుష్కలంగా అందింస్తాం.